## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి ఓ ఎస్ డి కె. వెంకటకృష్ణ



ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 28:ప్రఖ్యాత కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున శ్రద్ధా భక్తులతో మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మి హెూమం, సుప్రభాత సేవ, అలంకరణోత్సవం, అత్యంత అద్భుతంగా అర్చకులు నిర్వహించారు . ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక అధికార ప్రతినిధి (ఓ ఎస్ డి) అయిన కె. వెంకటకృష్ణ తన కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.డీ.ఓ బి. వెంకటరామన్, కరుటూరి నరసింహారావు, ఏపుగంటి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రద్ధగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించారు.ఆలయమంతా భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. ఈ సందర్భంగా స్వామివారి చందన అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.


# పెన్ పవర్

ఉభయ గోదావరి

కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు




## ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా

### సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వం ధ్యేయం

### సుపరిపాలన తొలి అడుగులో పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి

రామచంద్రపురం, జూలై 28 పెన్ పవర్: "అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల అమలుతో ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం రామచంద్రపురం పట్టణంలోని 4, 5, 6 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్లిన మంత్రి, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు విస్తృతంగా వివరించారు.సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వం ధ్యేయం ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, వృద్ధులకు, వితంతువులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, పూర్తి వైకల్యంతో ఉన్నవారికి రూ.15,000 మంజూరు చేస్తున్నాం. దీపం పథకం కింద సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం" అని తెలిపారు. సత్ఫలి తాలు ఇస్తున్న కూటమి పాలన"ఆగస్టులో అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండేలా పాలన కొనసాగుతోంది" అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.గత ప్రభుత్వంపై విమర్శలు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కానీ మా ప్రభుత్వం ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టు కుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుంది" అన్నారు.ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యంప్రజల అభిప్రాయాలు స్వీకరించి మై టిడిపి యాప్‌లో నమోదు చేస్తూ, ప్రతి ఇంటికీ చేరి ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తున్నా మని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జ్‌లు, డీసీలు, అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.వాసంశెట్టి సుభాష్ నాయకత్వంలో రామచంద్రపురం ప్రాంతంలో సుపరిపాలన కార్యక్రమం ప్రజల్లో విశ్వాసం నింపుతోంది.



## ఇంటివద్దకే రేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకోండి

### వృద్ధులు, వికలాంగులకు సూచించిన సివిల్ సప్లై డిటి శాంతి ప్రియ

గోకవరం, పెన్ పవర్, జూలై 28 : వృద్ధులకు వికలాంగులకు నాలుగు రోజులు ముందే ఇంటి వద్దకే రేషన్ అందేవిధంగా ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వల్లూరి శాంతి ప్రియ తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించాలని రేషన్ డీలర్లకు సూచించారు. 65 సంవత్సరాల పైబడిన వారు, వికలాంగుల లిస్ట్ గ్రామాలలో రెవెన్యూ అధికారుల వద్ద ఉందని, అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే రేషన్ అందజేయా లన్నారు. అదేవిధంగా ఐవిఆర్ఎస్ కాల్స్ విషయంలో లబ్ధిదారులు జాగ్రత్తగా సమాచారం అందించాలన్నారు. ప్రతి నెల 26 తారీఖు నుండి 31 వరకు వృద్ధులకు ముందుగానే రేషన్ అందించబడుతుం దన్నారు. ముందుగా తీసుకోలేని పక్షంలో మిగతా లబ్ధిదారులతోపాటు రేషన్ తీసుకునే సదుపాయం కూడా ప్రభుత్వం కల్పించిందని ప్రతిరోజు ఎప్పటికప్పుడు రేషన్ పంపిణీ విధానాన్ని స్వయంగా తానే పర్యవేక్షణ చేస్తానని సివిల్ సప్లైస్ డిటి తెలిపారు.

## మీకోసంలో సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపాలి

### క్రియాత్మకంగా నూటికి నూరు శాతం సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలి

### ప్రజలకి మరింత సమర్థవంతంగా పౌర సేవలు కోసం 9552300009 వాట్సాప్ గవర్నెన్స్

### పిజిఆర్ఎస్ పరిష్కార స్థాయి కోసం 1100

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు



గోకవరం, పెన్ పవర్, జూలై 28: మీకోసం'లో అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సకాలంలో క్రియాత్మకంగా నూటికి నూరు శాతం అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్. చిన్న రాముడు అన్నారు. సోమవారం గోకవరం మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా సర్వే అధికారి బి. లక్ష్మీ నారాయణ, డిఎమ్ హెచ్‌వో కే. వెంకటేశ్వరరావు,ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలన్నారు. గోకవరం పిజిఆర్ఎస్‌లో భాగంగా ప్రజల నుంచి 69 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి వాటిని సంతృప్తికర స్థాయిలో సమర్థవంతంగా పరిష్కరిస్తూ పారదర్శకతకు పెద్ద పీట వేయాలని,బాధ్యతాయుతంగా అర్జీదారుల సమస్యలపై సకాలంలో స్పందిస్తూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఫిర్యాదులపై వేగవంతమైన పరిష్కారంపై సంబంధిత అధికారులకు మార్గ నిర్దేశం చేసుకోవాన్నారు. డివిజన్ మండల స్థాయిలో అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలు తమ అర్జీలను తమకు మండల స్థాయిలో సమీపంలో ఉండే అధికారికి అర్జీ ఇవ్వాలని, వాటిని ఆన్లైన్ లో నమోదు చేసి, వాటికి అర్హత మేరకు పరిష్కారం అయ్యే విధంగా సంబంధించిన పరిష్కార చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వ డం కోసం "1100" మీ–కోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ ప్రస్తుత స్థితిని తెలుసుకోవచ్చునని జాయింట్ కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రజల నుంచి పీజీఆర్ ఎస్ అర్జీలను జిల్లా , డివిజన్, మునిసిపల్ , మండల, సచివా లయ స్థాయిలో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం **meekosam.ap.gov.in** పోర్టల్ లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు.నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు "మీ కోసం" వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చునని జాయింట్ కలెక్టర్ తెలియ చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా ప్రజలకి పౌర సేవలు పొందవచ్చు అని పేర్కొన్నారు. అందుకోసం ప్రజలు వారి సెల్ ఫోన్లలో ఈ నంబర్ నిక్షిప్తం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో కే. వెంకటేశ్వరరావు, ఎ. డి. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ బి.లక్ష్మీనారాయణ, మండల తహసిల్దార్, పి.సాగర్, ఎంపీడీవో, ఎం. గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న కుమారి

**అడ్డతీగల పెన్,పవర్,జూలై 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జి రెడ్డినీ వారి స్వగృహం వద్ద సోమవారం బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ. స్వప్న కుమారి మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా రంపచోడవరం నియోజక వర్గంలో బీజేపీ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె చర్చించారు, నూతన జిల్లా కమిటీలో కీలక పదవి అయినా జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన స్వప్న కుమారినీ, ఈ సందర్బంగా ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి స్వప్న కుమారిని సాలువ కప్పి సన్మానించారు, అనంతరం పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చెయ్యాలని ఆయన సూచించారు.

# మద్యం షాపుల అక్రమాలు

## విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలి. లోతా రామారావు డిమాండ్..



**దేవీపట్నం/రంపచోడవరం,పెన్ పవర్,జూలై28:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న మద్యం షాపుల్లో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆరోపించారు.ఎటపాక,కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు,మారేడుమిల్లి,రంపచోడవరం,దేవీపట్నం,గంగవరం,అడ్డతీగల,వై.రామవరం,రాజవొమంగి,మండలాలలో గిరిజనుల పేరుతో లాటరీలో పొందిన మద్యం షాపులను గిరిజనేతరులు ఆక్రమించి నడుపుతున్నారని,అందులో గిరిజనులను మభ్యపెట్టి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా,మద్యం కొనుగోలు చేసిన వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు.గిరిజన ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నా ఎక్సైజ్ శాఖ కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు.కొన్ని షాపుల్లో తెలంగాణ,ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి అక్రమంగా మద్యం తీసుకువచ్చి విక్రయిస్తున్నారని ఆరోపించారు.ఈ చర్యల వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం ఏర్పడుతున్నదీ,ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతున్నదీ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో తక్షణమే టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి,మద్యం షాపులపై విస్తృతంగా విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇచ్చిన మాట గుర్తు చేస్తున్నాం..




**కుక్కునూరు,పెన్ పవర్,జులై 28:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏఐటీయూసీ కుక్కునూరు మండల కన్వీనర్ కొన్నె.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కుక్కునూరు భవన నిర్మాణ కార్మికులతో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్మికుల్లో సింహ భాగంగా ఉన్న భవన నిర్మాణ రంగ వర్కర్ల పరిస్థితి దారుణంగా ఉందని వారి సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో కార్మికుల నిధులు పక్కదారి పట్టడం వలన కార్మికుల కుటుంబాలకు చెల్లించాల్సిన క్లైములు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందనిన్నారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు కాలయాపన చేస్తుందని ఆయన ప్రశ్నించారు.సత్వరమే బోర్డును పునరుద్ధరించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం తహశీల్దార్ రమేష్ బాబుకి వినతిపత్రం అందజేశారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల,భవన నిర్మాణ వర్కర్స్ కుక్కునూరు మండల యూనియన్ అధ్యక్షుడు కుండా. సాంబయ్య,కార్యదర్శి దుక్కిపాటి.మహేష్,ఉపాధ్యక్షులు వీరమల్ల.రాజేష్,సహాయ కార్యదర్శిలు రమేష్, సంపత్,వలి,నాగరాజు,వెంకటేష్,మనోహర్,యాహెూన్ తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కో అధికారి..ఒక్కో పేద కుటుంబానికి మద్ధతుగా

# ముందుకు రావాలి

### ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం

**దేవీపట్నం/రంపచోడవరం,పెన్ పవర్,జూలై28:** ఏజెన్సీ ప్రాంతాల్లో తీవ్ర పేదరికంలో ఉన్న గిరిజన కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పిలుపునిచ్చారు.రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాటాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులే వ్యక్తిగతంగా ఒక్కొక్క పేద కుటుంబాన్ని దత్తత తీసుకుని,వారిని ఆర్థికంగా పటిష్టంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వస్తున్నారు.అదే తరహాలో మనం కూడా ఏజెన్సీ ప్రాంతంలో నూటికి 20 మంది తీవ్రమైన పేదరికంలో ఉన్న గిరిజన కుటుంబాలకు అండగా నిలవాలి. ఒక్కో అధికారి,ఒక్కో పాత్రికేయుడు ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకుని వారి జీవనశైలిని మార్చేలా ముందుకు రావాలి అని తెలిపారు.ఈ సందర్భంగా రంపచోడ వరం సబ్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ...ఏజెన్సీలోని చాలా కుటుంబాలు పేదరికంతో బాధపడుతున్నాయి.ప్రభుత్వ పథకాలు అందక చాలామంది వెనుకబడిన స్థితిలోనే ఉన్నారు.ఇలాంటి వారికి పీ-4 ద్వారా అధికారుల మద్దతుతో ఆశాజ్యోతి చూపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రాబోతోంది అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్,డిప్యూటీ డైరెక్టర్లు రుక్మాండయ్య,షరీఫ్,ఏపీవో జనరల్ డీఎన్వి రమణ,ఇతర శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యసాయి కార్మికుల జీతాలు చెల్లించండి



### ప్రజల తాగునీటి కష్టాలు తీర్చండి

**పాటంశెట్టి సూర్యచంద్ర:** గోకవరం, పెన్ పవర్, జులై 28 : ప్రజలకు తాగునీరు అందివ్వడం, ప్రభుత్వంలో పనిచేస్తున్న కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించడం ప్రభుత్వంలో ఉన్న పాలకులు, అధికారుల బాధ్యతని పాలకులు, అధికారులు తమ బాధ్యతలను విస్మరించారని గత 20 రోజుల నుంచి తమకు రావలసిన 19 నెలల జీతాలు ఇప్పించాలని కార్మికులు సమ్మె చేస్తున్నా వారి ఆకలి కేకలు అధికారులకు వినిపించడం లేదని,ప్రజల తాగునీటి కష్టాలు పాలకులకు కనిపించడం లేదని సామాజికవేత్త పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. రంపచోడవరం,జగ్గంపేట, రాజానగరం శాసనసభ్యులు బాధ్యత వహించి వెంటనే కార్మికులకు జీతాలు మొత్తం బకాయిలు ఇప్పించే విధంగాను, ప్రజల తాగునీటి సమస్య తీర్చేందుకుగాను సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు సమస్య తీవ్రతను వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా సంబంధిత శాసనసభ్యులను కోరారు. పాలకులు, అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా కాలయాపన చేసినట్లయితే ఆగస్టు 18వ తేదీన పదివేల మంది మహిళలతో రాజమండ్రి జిల్లా కలెక్టరేట్‌ని ముట్టడిస్తామని పాటంశెట్టి సూర్యచంద్ర హెచ్చరించారు. స్థానిక తహసిల్దార్ ఆఫీస్ నందు నిర్వహించిన పిజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు కార్మికులకు జీతాలు చెల్లించాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని బాధితులతో కలిసి పాటంశెట్టి సూర్యచంద్ర వినతిపత్రాలు అందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం -జ్యోతుల నవీన్



**గోకవరం, పెన్ పవర్, జులై 28 :** పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గోకవ రంలో సోమవారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నవీన్ పాల్గొన్నారు. గోకవరంలో సుమారు 25 మంది లబ్దిదా రులకు 14 లక్షల 81 వేల 461 రూపాయల చెక్కులను నవీన్ అందించారు. జగ్గంపేట నియోజవర్గంలో ఇప్పటివరకు 350 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అనారోగ్యంతో ఉన్న వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమం చేపట్టారని, పార్టీలకతీతంగా అందరిని ఈ పథకం ద్వారా కూటమి ప్రభు త్వం ఆదుకుంటున్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు మంజూరు, గృహాల మంజూరు, పెన్షన్ల మంజూరు తదితర సంక్షేమ కార్యక్రమాలపై పార్టీలకు అతీతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలు ఇచ్చార న్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుంటే ఓర్వలేని వైసిపి మాత్రం కూటమి పాలనపై బురద జల్లుతుందన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు పేరుతో భారీగా దోచుకున్న వైసిపీ ప్రజలకు మాత్రం నిలువ నీడ సమకూర్చలేకపోయిందని విమర్శించారు. ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలోనూ, ఇళ్ల స్థలాలు, ఇండ్ల మంజూరు తదితర అంశాలపై దృష్టి పెట్టి అభివృద్ధి పథకాలను అందరికీ అందే విధంగా చూడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనపరెడ్డి బాబు,గాజింగం సత్తిబాబు,మంగరాతి రాము, ఉంగరాల రాము, ద్వారపూడి శ్రీను,గున్నూరి లాజరు,చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా,ఆచంట రాజు ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ హెపటైటీస్ దినోత్సవం సందర్బంగా... అవగాహనా కార్యక్రమం





**అడ్డతీగల, పెన్ పవర్, జూలై 28:** ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూ.హెచ్.ఓ వారు ఓల్డ్ హెపటైటిస్ కార్యక్రమం ను జులై 28వ తేదీన జరుపుతారు. ఈ సందర్భంగా డాక్టర్ పండా.సతీష్ మాట్లాడుతూ వైరల్,హెపటైటిస్ గురించి, ఇన్ఫర్మేషన్ దాని నుంచి వచ్చే జబ్బులు గురించి అందరికి తెలియజేయుటకు సోమవారం ఈ కార్యక్రమంను అడ్డతీగల హాస్పిటల్ లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు . ఇది ఐదు రకాల వైరస్ ల వల్ల వస్తుంది అని తెలిపారు. అదే విదంగా మొదటిగా హెపటైటీస్ ఏ.బి.సి. డి. ఇ.ఇందులో ఏ మరియు ఇ వైరసలు త్రాగు నీళ్లు, ఆహారం కంటమినేట్ వల్ల వస్తుంది అని చెప్పారు. ఇ వైరస్ ఇన్ఫెక్షన్ అయినా వాళ్లకు ఫీవర్, లూస్ మోషన్స్, ఆకలి మందగించడం, శరీరం విపరీతంగా నొప్పులు ఉండడం, కళ్ళు పచ్చగా అవ్వడం ఇ వ్యాధి లక్షణాలు అని చెప్పారు. వైద్యం విషయానికి వస్తే జ్వరంనకు నీరసంనకు, లివర్ నకు కొన్ని సపోటింగ్ మెడిసిన్స్ ఇస్తారు. దానితోనే కొన్ని వారాలలో రికవరీ అవుతారు. ముఖ్యంగా హెపటైటీస్ బి మరియు సి వైరస్ లు ఎలా వ్యాప్తి చెందుతాయి అంటే ఇన్ఫెక్ట్ అయినా పేషెంట్ బ్లడ్ కానీ, లేకపోతే శరీరం లో ఫ్లూయిడ్, లైక్ సలైవా కానీ, సెమెన్ కాని వీటి వల్ల స్ప్రెడ్ అవడానికి అవకాశం ఎక్కువగా ఉంటాయి. రక్తం ఎక్కించు కోవడం, అన్ స్టేరైల్ సూదులు,ఎవరిఅయితే తల్లికి కి ఇన్ఫెక్షన్ అయితే బిడ్డకి కి వెళ్లాడని అవకాశం ఉంటుంది అని ఇ వైరస్ అక్యూట్ గా అయి పచ్చకామెర్లు, ఇలాగే కాకుండా, శరీరంలో ఇమిడిపోయి ఇబ్బంది పెడుతుందని తెలిపారు. దీన్ని క్రానిక్ హెపటైటీస్ అంటారు. ఈ క్రానిక్ హెపటైటీస్ ఏళ్ల తరపడి మన శరీరములో ఉండడం వల్ల ఐదు, పది సంవత్సరాలు ఉండి లివర్‌ని ఎఫెక్ట్ చెయ్యడానికి ఛాన్స్ ఉంటుంది. లివర్ బాగాఎఫెక్ట్ అయి ఫిరోఫిఫోఫ్ లివర్, లివర్ ఫెయిల్యూర్, లివర్ కాన్సర్,డెవలప్ అయినా వ్యాధి లక్షణములు బయటపడవు. ఒకసారి ఇది వచ్చింది రోగికి కళ్ళు పచ్చగా కనిపించడం, కడుపులో చేరడం, కాళ్ళ వాపులు, రక్తపు వాంతులు అవ్వడం, రోగి కోమాలోకి వెళ్లడం, వంటి ఇబ్బందులు వస్తుంటాయి. ఏదైతే హెపటైటీస్ బి, సి ఉన్న వాళ్లలో క్రానిక్ ఇన్ఫెక్షన్ ఉన్నవాళ్లలో కూడా 90% ఉన్నదని తెలియక ఎక్కుగా లివర్ సమస్య అనేది ప్రోగాసీవ్ స్టేజ్ లో బయట పడుతూ ఉంటుంది. ఎవరైనా రిస్క్ ఫ్యాక్టర్స్ ఉన్నవాళ్లు, టెస్ట్ చేసుకుని దానికి ఈ లాస్ట్ ఫ్యూ డికేడ్స్ లో ఎఫెక్టివ్ ట్రీట్మెంట్ ఉందని ఎవరికీ అయితే హెపటైటీస్ బి కిగాని సికి గాని మంచి వైద్యం ఉందని తెలిపారు. అదే విదంగా హెపటైటీస్ సికి అయితే టాబ్లెట్స్ ద్వారా తగించవచ్చని అన్నారు. కాబట్టి ముందుగా గ్రహించి ఎవరైతే స్క్రీన్స్ చేయించుకుని ట్రీట్మెంట్ తీసున్నట్లు అయితే హెపటైటీస్ తగ్గించవచ్చు అని కౌన్సిలర్ నారే .వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్స్, స్టాఫ్,తదితరులు పాల్గొన్నారు.



# మారేడుమిల్లి సీఐగా నాగేంద్ర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూలై28:** మారేడుమిల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నాగేంద్ర ప్రసాద్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఎస్సై కె. శ్రీనివాస్,గుర్తేడు ఎస్సై వెంకన్న,పోలీస్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు.నూతన బాధ్యతలపై శుభాకాంక్షలు తెలియజేస్తూ,సహకారం అందిస్తామని తెలిపారు.నాగేంద్ర ప్రసాద్ సీఐగా బాధ్యతలు చేపట్టడం ద్వారా మారేడుమిల్లి మండలంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావచ్చని స్థానికులు ఆశిస్తున్నారు.ఆయన గత అనుభవం,క్రమశిక్షణ,పోలీస్ వ్యవస్థను మరింతగా అభివృద్ధి చేస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# తుప్పలు-చెట్ల మధ్య ప్రమాదాల రహదారి!

## పోతవరం-గోకవరం రోడ్డుపై మలుపుల్లో ప్రాణహాని

ఇరువైపుల తుప్పలతో కనపడని రహదారి..వాహనదారుల ఆవేదన

ఇందుకూరుపేట దరిదాపుల్లోని **40 గ్రామాల ప్రజలకి ప్రాణహాని..**

తుప్పలు తొలగించండి.. అధికారులు స్పందించండి







**దేవీపట్నం,పెన్ పవర్,జూలై27:** ేవీపట్నం మండలంలోని పోతవరం నుంచి గోకవరం వరకు సాగిన సుమారు 15 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్డుపై ప్రజలు ముమ్మాటికీ ప్రాణాలు చేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుకు ఇరువైపులా తుప్పల చెట్లు ఏపుగా పెరిగిపోవడం వల్ల మలుపుల వద్ద రహదారి పూర్తిగా కనపడని స్థితి ఏర్పడింది. హెచ్చరిక బోర్డులు కూడా తుప్పలు మాటను రోడ్డు వంక తొంగి చూస్తున్నాయి.ఈ రోడ్డులో ముఖ్యంగా ఇందుకూరుపేట వద్ద మండల స్థాయి కార్యాలయాలు ఉండడంతో పక్కనున్న 40కి పైగా గ్రామాల ప్రజలు తరచూ ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారు.అయితే మలుపుల్లో తుప్పల విస్తృతి కారణంగా ప్రమాదాలు వరుసగా సంభవిస్తున్నాయి. ఇటీవల పలువురు వాహనదారులు చెట్ల మధ్య నుంచి రహదారి కనిపించక రోడ్డు తప్పిన ఘటనలు చోటుచేసుకున్నాయి.చిన్న వాహనాలు, బైక్‌లు తరచూ రోడ్డునే దాటి పొలాల్లోకి జారిపోతున్నాయి.ప్రజలు ఆవేదనతో అంటున్నారు. ఇలా వదిలేస్తే మరికొన్ని ప్రాణాలు పోతాయేమో.అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారికి ఇరువైపులా పెరిగిన తుప్పల చెట్లను తరిగించి ప్రమాదాలు నివారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రత్యక్ష చర్యలే ప్రజలకు భరోసా పల్లె ప్రజలు ప్రధానంగా ఆధారపడే ఈ రహదారి నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిందని స్థానికులు వాపోతున్నారు.అధికార యంత్రాంగం అప్రమత్తమై వెంటనే తగిన చర్యలు తీసుకుని,తుప్పల పొదలను తొలగించకపోతే మరిన్ని ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న విలేకరి

**వై రామవరం,పెన్ పవర్, జూలై 28:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినిని జ్యోతి విలేకరి సోమవారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సహాయం అందించిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే మండలంలో చవిటి దిబ్బలలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న రామవరపు మేఘన అనే విద్యార్థినిది రంపచోడవరం గ్రామం అని తెలిసిందన్నారు. సదరు విద్యార్థిని గత వారం రోజులుగా నీరసంతో బాధపడుతుందని తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటలకు సీరియస్ అయిందని విద్యాల యంలో ఏఎన్ఎం, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో సోమవారం ఉదయం 9 గంటల వరకు వైద్య సహాయం అందకపోవడంతో అలాగే ఉందని సిబ్బంది తెలిపారని అన్నారు. సదరు విద్యార్థినిని వాచ్ ఉమెన్ సహాయంతో చవిటి దిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించడం జరిగిందని విలేకరి తెలిపారు. సదరు విద్యార్థినికి ప్రస్తుతం ప్రభుత్వం వైద్య సహాయం అందుతుందని తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో విద్యాలయం సిబ్బంది ఏ ఒక్కరూ అందుబాటులో లేనట్లు తెలిసింది. ఇకనైనా అధికారులు స్పందించి వసతి గృహాలలో విద్యార్థినిలకు డిప్యూటీ వార్డెన్,ఏఎన్ఎం, ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినిని ఆసుపత్రికి తరలింపు





# అభివృద్ధి గురించే మాట్లాడే అర్హత కూటమికి లేదు

**వైఎస్ఆర్సీపీ హయాంలో పేద కుటుంబాలకు లబ్ధి... బాబు ష్యూరిటి - మోసం గ్యారంటీ సక్సెస్‌తో కూటమి నేతల్లో వణుకు**

**అభివృద్ధికి ఆరాధ్యుడు జగిరెడ్డిని విమర్శించే స్థాయి లేదు.. ఏడాది పాలన అంతా అవినీతి మాయం.. కూటమి నేతల్లోనే రగులుతున్న అసంతృప్తి జ్వాలలు**





**ఆలమూరు, పెన్ పవర్,జూలై 28:** వైఎస్ఆర్సీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత ఏడాది కాలంలో అవినీతి లో కూరుకుపోయిన కూటమి నేతలకు లేదని మండల వైఎస్ఆర్సీపీ తీవ్రంగా విమర్శించింది. ఆలమూరులోని వైఎస్ఆర్సీపీ నేత నాయుడు ప్రసాద్ నివాసంలో మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పలువురు నేతలు పాల్గొని ప్రసంగించారు. మండల కన్వీనర్ తమ్మన మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ హయాంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమ న్యాయం పాటించిన ఘనత మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పారదర్శకంగా మద్యం విధానం అమలు చేస్తే కూటమి నేతలు, కార్యకర్తలు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి జేబులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈనెల 26న ఆలమూరులో ప్రతిష్టాత్మకంగా జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం విజయవంతం అయిన తీరును చూసి కూటమి నేతల్లో వణుకు ప్రారమైందన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ గెలుపును ఎవ్వరూ అపలేరన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజక వర్గంలోనున్న రెండు మార్కెటింగ్ చైర్మన్ పదవులు శెట్టిబలిజ కులస్తులకు కట్టబెట్టిన సంగతిని ప్రజలు మరవరన్నారు. అలాగే వైఎస్ఆర్సీపీ హయాంలో సొసైటీ పదవులను ఎస్సీ, బీసీ వర్గాలకు కేటాయిస్తే ప్రస్తుత కూటమి నేతలు మాత్రం మండలంలో అన్ని పదవులను అగ్రవర్ణాలనే నియమించారని ఆరోపించారు. సూర్యారావుపేటలో ఒక కూటమి నేత డ్రైన్ ఏర్పాటు చేస్తానని చెప్పి వసూలు చేసిన రూ.ఐదు లక్షలకు కూటమి నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలో కూటమి నేతలు చేస్తున్న అక్రమాలపై వైఎస్ఆర్సీపీ నేతలు నల్లి రాజు, నాయుడు ప్రసాద్ విరుచుకు పడ్డారు. ఏడాది పాలనపై కూటమి నేతలే అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా జగ్గిరెడ్డి ఉన్నప్పుడే అంతా బావుందని కూటమి నేతలు అంతర్గత సంభాషణల్లో వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతుందని పేర్కొన్నారు.

**నూకాంబిక ఆలయ అభివృద్ధిలో జగ్గిరెడ్డిది చెరగని ముద్ర**

మండలములో చింతలూరులో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి సుమారు రూ .1.60 కోట్లను మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రజల మదిలో చెరగని ముద్ర వేశారని వైఎస్ఆర్సీపీ నేత, మాజీ ఏజీపీ నామాల శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఎన్ని విమర్శలు ఎదురైనా భవిష్యత్ లో ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు వైఎస్ఆర్సీపీ ప్రత్యేక ప్రణాళికతో ఉందన్నారు. అమ్మవారి ఆదాయాన్ని అన్ని విధాలుగా దోచుకుంటున్న కూటమి నేత ఎవ్వరో, ఆలయ వ్యవహారాల్లో అతని పాత్ర ఏమిటో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. అమ్మవారి ఆలయాన్ని తమ హయాంలో అభివృద్ధి చేస్తే ఆ ఘనత తమదంటూ టీడీపీ నేతలు ప్రచారం చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అలాగే గ్రామానికి చెందిన కూటమి నేత కబంధ హస్తాల నుంచి అమ్మవారిని, ఆలయాన్ని కాపాడాలని ఆయన కూటమి నేతలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సీపీ నేతలు నాంద్ర నాగమోహన్ రెడ్డి, తోరాటి రాంబాబు, రావాడ సత్తిబాబు, నాతి కుమార్ రాజా, వనుం సూరిబాబు, జుత్తుక వెంకట్రావు, మోటుపల్లి వెంకన్న, యాళ్ళ రవిరాజా, తోరాటి గోవిందు, కోలా నాని తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ హుండీల లెక్కింపు



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 28:** చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో సోమవారం అమ్మవారి ఆలయ హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. దేవదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు పర్యవేక్షణలో, గ్రామ పెద్దల సమక్షములో హుండీలు తెరిచి లెక్కించారు. మే 3వ తేదీ నుంచి నేటి వరకూ అనగా 2 నెలల 25 రోజులకు గాను రూ. 4,56,140/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఆరు వేల నూట నలభై రూపాయలు) ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి తెలిపారు.

## రహదారుల కోసం మాట్లాడే కనీస అర్హత వైసీపీకి లేదు

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు**



అమలాపురం పెన్ పవర్ జూలై 28 :సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత గ్రామీణ, పట్టణ రహదారులకు మహర్దశ వచ్చిందని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గంపెడు మట్టి కూడా రహదారుల బాగు కోసం వేయలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దాల సుబ్బారావు వైసీపీ నాయకుల తీరుపై మండి పడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... గత ప్రభుత్వ హాయాంలో రహదారులను నరక ప్రాయంగా తయారు చేశారని, ఎక్కడికక్కడ రోడ్లు గుంతలు గుంతలుగా దర్శనమిస్తూ.. ప్రయాణం నరకప్రాయంగా మారేదన్నారు. టడిపి, జనసేన, బిజెపి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే రహదారులకు మహర్దశ పట్టిందని, రాష్ట్రంలో ఎక్కడికక్కడ తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఉపశమనం కల్పించారన్నారు. రహదారుల బాగోగుల విషయంలో మాట్లాడే కనీస అర్హత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి లేదని గుర్తు చేశారు. పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం తొత్తరమూడి- ముక్తేశ్వరం రహదారి విషయంలో నిన్న వైసీపీ చేసిన తీరును మద్దాల ఎండగట్టారు. మీ హయాంలో మండల జడ్పీటిసిగా ఉండి ఏం ఉద్ధరించారని ఘాటుగా ప్రశ్నించారు. జిల్లా పరిషత్ సమావేశంలో ఏనాడైనా ఈ రహదారికి కోసం లేవనెత్తావా..! అంటూ మండిపడ్డారు. మీ వైసీపీ హయాంలో ఈ రహదారి నిర్మాణం విషయంలో చేసిన తప్పిదాల వల్లే మేము అష్టకష్టాలు పడాల్సి వస్తుందని, దానివల్లే కొంత ఆలస్యమవుతుందని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకుండా మీ వైసీపీ ప్రభుత్వం వారిని సర్వ నాశనం చేసిందన్నారు. మంజూరైన నిధులను కూడా దారిమల్లించే ప్రయత్నాలు చేసారన్నారు. "ఇదుగో తోక అంటే.. అదిగో పులి" అన్న చందాన ఇవాల అయిపోతుంది,అయిపోయిందని గత ఐదు సంవత్సరాలుగా ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చింది మీరు కాదా..! అంటూ మద్దాల సుబ్బారావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ సారథ్యంలో స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఎంపీ హరీష్ మాథుర్ ఆద్వర్యంలో అన్న మాట ప్రకారం సక్రాంతి లోపుగా తొత్తరమూడి- ముక్తేశ్వరం రహదారి నిర్మాణం చేపడతారని సుబ్బారావు స్పష్టం చేశారు. ఇకనైనా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం పై అబద్దపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు..

## నూతన దేవాలయ నిర్మాణానికి విరాళం

**వాసిరెడ్డి మధు కుటుంబ సభ్యులు**






**టి. నర్సాపురం, పెన్ పవర్, జూలై 28:** బంధంచర్ల గ్రామంలో నూతన ఆర్ సిఎం దేవాలయంకి నిర్మాణానికి వైయస్సార్ సీపీ ఏలూరు జిల్లారైతు సంఘ అధ్యక్షులు మరియు కె.జగ్గవరం సొసైటీమాజీ అధ్యక్షులు వాసిరెడ్డి మధు మరియు వారి కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు చెక్కును ఆర్.సి.యం చర్చి సంఘస్థులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మధు గ్రామ స్తులు ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గ్రామస్తులు మరియు చర్చ్ సంఘస్తులు వాసిరెడ్డి మధు మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించి కృతజ్ఞతలు తెలియచేసారు.

# శివకోటి గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల బాగోగులపై దర్యాప్తు చేయండి

## గ్రీవెన్స్‌లో దళిత చైతన్య వేదిక పిర్యాదు



అమలాపురం పెన్ పవర్, జూలై 28: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం శివకోటి గ్రామం18 ఎకరాల్లోనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో నున్న విద్యార్థుల బాగోగులపై సంబంధిత అధికారులు సమగ్ర దర్యాప్తు చేయ్యాలని సోమవారం రాజోలు తాసీల్ధార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అధికారులైన తాసీల్ధార్ సిహెచ్ భాస్కర్‌కు ఎంపిడివో కె వెంకటేశ్వరరావు కు దళిత చైతన్య వేదిక నాయకులు లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ మేరకు దళిత చైతన్య వేదిక నాయకులు మాట్లాడుతూ శివకోటి గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు భోజన వసతి సరిగా లేదని, మౌలిక సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత అస్తవ్యస్తంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దళిత చైతన్య వేదిక దృష్టికి వచ్చిందని, ఈ సమస్యలను పరిష్కారించాల్సిందిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శెలవు రోజైన ఆదివారం విద్యార్థులను చూడటానికి వస్తున్న తల్లిదండ్రులకు విద్యార్థులను చూపించడం లేదని, గురుకుల విద్యాసంస్థ బయట గేటు వద్ద తల్లితండ్రులు ఎండలో పడిగాపులు పడి అవస్థలు పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దళిత చైతన్య వేదిక దృష్టికి వచ్చిందని ఈ సమస్యను కూడా పరిష్కరించాలని గ్రీవెన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు దళిత చైతన్య వేదిక నాయకులు తెలిపారు. అనంతరం రాజోలు ఒకటోవ ఎంఈవో నల్లి మనోహరం, రెండోవ ఎంఈవో టీఎస్కెడి ప్రసాద్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు దళిత చైతన్య వేదిక నాయ కులు తెలిపారు. శివకోటి గురుకుల విద్యాసం స్థల్లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోతే జిల్లా కలక్టర్ దృష్టికి, సాంఘిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు దళిత చైతన్య వేదిక నాయకులు ఈ సందర్భంగా తెలియచే సారు. శివకోటి గురుకుల పాఠశాలపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల గతంలో ఒక విద్యార్థిని మరణించిందని, ఇప్పటికి ఆ విద్యార్థిని మరణా నికి గల వాస్తవికమైన కారణాలు తెలియలేదని దళిత చైతన్య వేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా శివకోటి గురుకుల పాఠశాలపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ వుండాలని దళిత చైతన్య వేదిక నాయ కులు ఉన్నతాధికారులను కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్, సభ్యులు చింతా శ్రీనివాస్, మట్టా సురేష్ కుమార్, చింతా మధుకుమార్, బొడ్డపల్లి ప్రసాద్, బుంగ శ్రీనివాస్, కాలేపు రమణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలి

### బంజారా బజరంగీ బేరి సంఘం

టి.నర్సాపురం, పెన్ పవర్, జులై 28: టీ నర్సాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగ రాజ కుమారి ని బంజారా భజరంగీ భేరి సంఘ నాయకులు భూక్యా వేణుగోపాల్, లావుడియా నాగేంద్ర, జరబల యుగంధర్ కలిసి కృష్ణాపురం రుద్రకోట రాజు గూడెం, ప్రకాష్ నగర్,పుట్రేపు,కాపు గూడెం, రాజులగూడెం గ్రామాలను కలిపి ప్రత్యేక గ్రామపంచాయితిని ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ ఎర్రకాలువకు ఎగువన ఉన్న గ్రామాలు భౌగోళికంగా దూరంగా ఉండటం వలన, ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడి ఉండడం వలన దశాబ్దాలుగా అభివృద్ధికి చాలా దూరంగా ఉన్నాయని అన్నారు. ఆ గ్రామాల్లో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్నందున, 500 జనాభా దాటిన గిరిజన గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నందువలన కృష్ణాపురం కేంద్రంగా ఆయా గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే గ్రామపంచాయతీ మండల పరిషత్ స్థానిక సంస్థలు ప్రత్యేక పంచాయతీకి తీర్మానాలు చేశాయని అయినప్పటికీ గ్రామపంచాయతీ ఏర్పాటు కాలేదని రాబోయే స్థానిక ఎన్నికలలోపు కృష్ణాపురాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిగి గ్రామ పంచాయతీ ఏర్పడేలా చూడాలని అన్నారు. మహాత్మా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించేందుకు, అంబేద్కర్ ఆశించిన అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కేలాగా గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాధికారులను కోరారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

### టి. నరసాపురం జనసేన పార్టీ మండల కార్యాలయం





టీ నర్సాపురం, పెన్ పవర్, జులై 28: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన ఆదేశాలతో బొర్రంపాలెం గ్రామానికి చెందిన గుండె రాజుకు, టి. నరసాపురం గ్రామానికి చెందిన షేక్ మహ్మద్ అల్లి సాహెబ్‌కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్‌కి,ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు, సిహెచ్ నవీన్, కంపసాటి రమేష్, పాలేటి సత్తిబాబు, కొరివి శ్రీకాంత్, పబ్బు జయరాజు, పల్లగాని పోతురాజు, జనసైనికులు, తదితరులుపాల్గొన్నారు.

## మత్తుపదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



గోకవరం, పెన్ పవర్, జులై 28 : మండలంలోని కొత్తపల్లి ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో సోమవారం మత్తుపదార్థాల వాడకం, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి సమకాలీన సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్త్ జోన్ డీఎస్పీ వై శ్రీకాంత్ హాజరయ్యారు. కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ నేటి యువత మానసిక ఒత్తిడి, పొరుగువాళ్ల ప్రభావం కారణంగా డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఈ చెడు వ్యసనాలనుంచి దూరంగా ఉండాలని,ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే నైతిక విలువలు అవసరమని సూచించారు. అలాగే, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై ఆయన స్పష్టమైన అవగాహన కల్పించారు. యువత తమ ప్రవర్తనపై పర్యవేక్షణతో ఉండాలని, ఆన్‌లైన్ వేదికల వాడకంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నేరాలకు దారితీసే పరిస్థితులను సమాజం నుంచి పూర్తిగా తొలగించాలంటే యువత భాగస్వామ్యం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కోరుకొండ సిఐ సత్యకిశోర్ ఎస్సై వివిఎస్వీ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ కమిటీపై సమీక్ష



అమలాపురం పెన్ పవర్ జూలై 28: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధరల పర్యవేక్షణ కమిటీ ప్రాథమిక అవసరాల వస్తువుల ధరల ను పర్యవేక్షించి నియంత్రణలో ఉంచడంలో కీలకంగా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, కమిటీ చైర్మన్ టి నిషాంతి అన్నారు. సోమవారం స్థానిక పిజిఆర్ఎస్లో జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ కమిటీ పనితీరుపై ఆమె కమిటీ సభ్యులతో సమీక్షించి మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల రాష్ట్రస్థాయి బృందం పర్యటించి ప్రాథమికంగా అవసరమైన నిత్యావసరాలు ధరల నియంత్రణలో కమిటీ సంతృప్తికరంగా పనిచే స్తున్నట్లు వెల్లడించిందన్నారు. జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ కమిటీ ప్రధాన ఉద్దేశ్యం అని, ప్రజలకు సరసమైన న్యాయమైన ధరలకే వస్తువులు అందుబాటులో ఉండేలా చూడడంలో కీలక భూమిక పోషస్తాందన్నారు.. అత్యవసర వస్తువుల ధరల పర్యవేక్షణ, బియ్యం, పప్పులు, చక్కెర, నూనె వంటి ప్రాథమిక వస్తువుల ధరలను కమిటీ ధరలు నియంత్రణలో ఉండేటట్లు పర్యవేక్షించాలన్నారు ధరల పెరిగిన సందర్భాల్లో కృత్రిమ కొరత వంటి కారణాలను విశ్లేషించి నియంత్రణ చర్యలు బలోపేతం చేయాలన్నారు. వాణిజ్య శాఖకు నివేదిక పంపించి ప్రభుత్వానికి ధరల సమాచారం పంపడం జరుగుతుందన్నారు. నకిలీ సరుకులు నిబంధనల ఉల్లంఘనలను అరికట్టడంలో కమిటీ ప్రత్యేక చొరవ చూపాలన్నారు ప్రజలందరికీ ప్రాథమిక అవసరాలు అందుబాటులో ఉండేలా కమిటీ పర్యవేక్షణ మరింత సమర్ధవంతంగా చేపట్టి జిల్లాను ప్రథమ శ్రేణిలో నిలపాలని ఆమె కమిటీ సభ్యులకు సూచించారు. సరఫరా డిమాండ్ మధ్య సమతౌల్యం సాధించడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ధరల నియంత్రణ,తోపాటుగా ప్రజలకు నాణ్య మైన కూరగాయలు, ఇతర సరుకులను బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరలకే రైతుబజార్లలో విక్రయించాలని, రైతు బజార్, మార్కెట్ కమిటీ ఆవరణలోను. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై విక్రయిస్తున్న బియ్యం, కంది పప్పు అమ్మకాలపై కమిటీ ధరల పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, మా ర్కెట్ కమిటీ ఏడి కే విశాలాక్షి, తూనికలు కొలతలు నియంత్రణ అధికారులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పీఎం అజయ్ పథకం 100% కేంద్ర ప్రాయోజిత పథకం. అదనపు ఉపాధి కల్పన,ఎస్సీ ఆధిపత్య గ్రామాలలో సామాజిక-ఆర్థిక సూచికలను మెరుగుపరచడం వంటి వివిధ కార్యక్రమాల ద్వారా ఎస్సీ వర్గాల్లో పేదరికాన్ని తగ్గించడం, ఈ పథక ప్రధాన లక్ష్యమన్నారు. ఆ దిశగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ గ్రామాలను రెండు దశలలో 34 ఎంపిక చేసి గ్రామ అభివృద్ధి ప్రణాళికలను రచించడం జరిగిందని,త్వరలో ఆ యొక్క పనులను అభివృద్ధి పనులను నిర్వహించడానికి ఉపాధి హామీ పథక అను సంధానంతో పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు.

# పీజీఆర్ఎస్ వేదికలో 921 ఫిర్యాదులు స్వీకరణ

## సమగ్ర పరిష్కారాలపై కలెక్టర్ ఆదేశాలు







కాకినాడ, జూలై 28 పెన్ పవర్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కింద సోమవారం కాకినాడ కలెక్టరేట్ లోని వివేకానంద హాలులో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రజల నుంచి వచ్చిన 921 అర్జీలను స్వీకరిం చారు. బియ్యం కార్డులు, పింఛన్లు, తల్లికి వందనం, ఉద్యోగ అవకాశాలు, భూమి సమస్యలు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పలు శాఖల అధికారులతో కలిసి హాజరైన కలెక్టర్, వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆయా శాఖలకు పంపించి, వాటిపై సత్వరంగా సంతృప్తికరమైన పరిష్కారం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఒకే అంశంపై పునరావృతంగా వస్తున్న ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. పరిష్కరించిన అర్జీలను జిల్లా స్థాయి అధికారులు ఆడిట్ చేసి నివేదిక పంపించాలి. ఆ తర్వాతే రాష్ట్రస్థాయి ఆడిట్‌కు పంపిస్తాం" అని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల వేదికకు హాజరు కాలేకపోయిన వారు తమ దరఖా స్తులను meekosam. ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, అర్జీల స్థితి తెలుసుకోవాలంటే 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేయవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు, సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసు, జీజీహెచ్ ఎస్డీసీ శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడమే వరలక్ష్మి కానుక ముఖ్య ఉద్దేశం

**రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**లక్కీడ్రా ద్వారా 150 మంది మహిళలకు ఉచితంగా బంగారు రూపులు పంపిణీ**



గోకవరం, పెన్ పవర్,జులై 28: మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడమే బంగారు వరలక్ష్మి కానుక ముఖ్య ఉద్దేశమని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం సూర్య ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన, బంగారు వరలక్ష్మి కానుక-3 కార్యక్రమం విజయవంతమైంది. తొలిత కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి దంపతులను అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, పూర్ణ కలశంతో స్వాగతం పలికి, పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వాలన చేసి లక్కీ డ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. డ్రాలో గెలిపోందిన 150 మంది మహిళలకు ఉచితంగా బంగారు రూపులను కంబాల శ్రీనివాసరావు, దంపతులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రావణ మాసంలో మహిళలు ఎంతో సంతోషంగా, పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో 2023 సంవత్సరంలో బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. అప్పుడు లక్కీ డ్రాలో బంగారు రూపులు గెలుపొందిన పేద మహిళలు కన్నీరుమున్నీరయ్యి, ఎంతో అదృష్టంగా భావించారని, వారి ఆనందాన్ని కల్లారా చూసానన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కానుక-3 మొదలుపెట్టామన్నారు. గత ఏడాది పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని, లక్కీ డ్రాలో గెలుపొందని మహిళలకు మాత్రమే ఈ ఏడాది లక్కీ డ్రా నిర్వహిస్తున్నామన్నారు.. రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రాజానగరం, సీతానగరం గ్రామాల్లో కొత్త రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. లక్కీ డ్రాలో రూపులు రాని మహిళలకు కనకదుర్గమ్మ అమ్మవారి పసుపు, కుంకుమ, జాకెట్ పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ గోకవరం మండలం అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, పసల గణేష్, దేశాల నరేష్, మంగరౌతు పద్దరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

# కాకినాడలో ఆర్మీ ర్యాలీ, జాతీయ హాకీ పోటీలకు భారీ ఏర్పాట్లు

## జేసీ రాహుల్ మీనా సమీక్ష





**కాకినాడ, జూలై 28 పెన్ పవర్:** కాకినాడలో వచ్చే నెల ఆగస్టులో జరగనున్న రెండు ప్రతిపష్టాత్మక కార్యక్రమాలకు సంబంధించి సోమవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఏర్పాట్లను సమీక్షించారు. ఆగస్టు 3 నుంచి 20 వరకు ఆర్మీ నియామక ర్యాలీ, ఆగస్టు 1 నుంచి 12 వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు కాకినాడ క్రీడా మైదానంలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జేసీ రాహుల్ మీనా%ా% రెవెన్యూ, ఆర్మీ, నగరపాలక సంస్థ, క్రీడా అభివృద్ధి సంస్థ, హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. కార్యక్రమాలు ఏ ఒక్కదానిలోనూ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వసతి, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, "ఆర్మీ నియామక ర్యాలీకి విచ్చేసే యువతతో పాటు హాకీ పోటీలకు హాజరవుతున్న క్రీడాకారులకు తాగునీరు, మరుగుదొడ్లు, భోజన సదుపాయాలు, నివాస వసతి తదితర అవసరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఈ నెల 30 నాటికి ఏర్పాట్లను పూర్తిచేయాలి" అని సూచించారు.పలు శాఖల అధికారులు పాల్గొన్న సమీక్షఈ పరిశీలనలో డీఆర్వో వెంకటరావు, ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఇ. వెంకటరావు, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీచరణ్, డీఎస్డీవో బి.శ్రీనివాస కుమార్, సమాచార శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సీహెచ్. బాబురావు, ఆర్మీ అధికారులు, హాకీ ఆంధ్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ రెండు ప్రోగ్రాములు కాకినాడకు పేరుతెచ్చే విధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేస్తోంది.

# కలెక్టరేట్‌లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ ,పెన్ పవర్ జూలై 28:** కాకినాడ కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావులతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ ను నిషేధించిన నేపథ్యంలో రూ.1.60 లక్షల వ్యయంతో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రాముఖ్యంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి, ప్రతివారం పీజీఆర్ఎస్‌కి వచ్చే అర్జీదా రులకు ఈ ప్లాంట్ ద్వారా తాగునీరు సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్, ఎంవన్ శివా ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే నాకు ప్రథమ కర్తవ్యం ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జులై 28:** సమస్యలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించడం జరుగు తుందని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలోనే ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపై చూపుతున్న స్పందన పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సంక్షేమమే నాకు ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఇంతవరకు ఏ నాయకుడు చేయని విధంగా ప్రజల అభ్యర్థనలను స్పందిస్తూ సమస్యలను తీర్చడం గొప్ప విషయమని స్థానికులు అభినందిస్తున్నారు.

# తోట త్రిమూర్తులుకు మైనార్టీ నాయకుల అభినందనలు



**మండపేట. పెన్ పవర్.జూలై 28:** ప్రభుత్వ సబ్ ఆర్డినేట్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను మండపేట మైనార్టీ నాయకులు అభినందించారు. మండపేట విజయ లక్ష్మి నగర్ లోని వైసిపి కార్యాలయం లో సోమవారం తోట త్రిమూర్తులు ను కలిసి తమ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ రబ్బానీ నేతృత్వంలో ముస్లిం నాయకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోట త్రిమూర్తులు నాయకత్వం లో వచ్చే మున్సిపాల్టీ, అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. తిరిగి జగన్ ముఖ్యమంత్రి కావడం, ఈ నియోజకవర్గం లో తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడం తథ్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో టౌన్ వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ మొహిద్దిన్, నాయకులు సాహస్తే హుస్సేన్ ,షేక్ ఖలీల్, హెచ్ఎంటి అల్తాఫ్, సర్కార్, షేక్ అర్షద్ లు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 28:** స్థానిక నగర్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని కార్మికులు సోమవారం ఘనంగా నిర్వహించారు.సిపిఐ ఎంఎల్ చారు మజుందార జూలై 28 అమరవీరుల 53 వ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వంలో కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాసిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసి రెడ్డి గణేశ్వరరావు పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 28న భారత కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో గొప్ప విప్లవకారులలో ఒకరైన, సిపిఐ ఎంఎల్ ప్రధాన కార్యదర్శి చారు మజుందార్ కు 53వ బలిదానం వార్షికోత్సవం సందర్భంగా మేము మా అత్యంత గౌరవప్రదమైన నివాళులు అర్పిస్తున్నాము అన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్ట్ ఉద్యమ పురోగతికి తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన దివంగత నాయకులైన అమర వీరులందరికీ నివాళులర్పిస్తున్నామన్నారు. 1970 సంవత్సర ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలిన తర్వాత జూలై 28 మా పార్టీ పునర్వ్యవస్థీకరణ రోజు కూడా ఇదే రోజుకా రావడం యాదృచ్ఛిక మన్నారు. తీవ్రమైన రాష్ట్ర అణచివేత, ప్రతికూల వాతావరణం మధ్య, సవాలుతో కూడిన నిర్మాణ దశలో పార్టీని నిర్మించి, నడిపించిన ముగ్గురు ప్రధాన కార్యదర్శులు చారు మజుందార్, జౌహర్, వినోద్ మిశ్రాల యొక్క అసంపూర్ణ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే పనికి మేము మమ్మల్ని తిరిగి అంకితం చేసుకుంటున్నాం అన్నారు. తొలుత చారు మజుందార్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరవీరులకు ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మహిళా సంఘం నాయకురాలు గండేటి నాగమణి ,గుమ్మడి పాదాలమ్మ,యువజన సంఘం నాయకులు కందుల క్రాంతి కుమార్, ఆదివాసిగిరిజన సంఘం రాష్ట్ర నాయకులు, రెడ్డి ఆనంద్ పాల్, గుణపు సాయి, కందుల కృప ప్రసాద్, కందుల వరలక్ష్మి, చందక ప్రసాద్, కొంతం రాజుసోమరాజు,పలపా సుందరి, చాచపల్లి సీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్ వెంకటలక్ష్మికి ఎంపిడిఓ రాజు అభినందన



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 28:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి కి ఎంపీడీవో ఏ.రాజు సోమవారం తన సిబ్బందితో కలిసి వెళ్లి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన కోరారు. అలాగే పలువురు రైతులు పుంత రహదారుల కోసం విజ్ఞప్తులు చేస్తున్నారని వాటిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ నిరంతరము కృషి చేస్తానని అన్నారు. అలాగే ఏఎంసీ చైర్మన్‌గా నియమించి నందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కొత్తపల్లి నగేష్, డిపి రావు, మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, ఏపీఓ అరుణకుమారి, సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ సతీష్ మోహన్, కంప్యూటర్ ఆపరేటర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు



**అమలాపురం పెన్ పవర్ జూలై 28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, నిర్వహిం చారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 27 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు.

# భవననిర్మాణ కార్మికుల ధర్నా



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జులై 28:** భవననిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పటిష్టంగా పనిచేయించి, పెండింగులో ఉన్న 46 వేల క్లెయిమ్ లను వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్య క్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. తాడేపల్లి గూడెం తాసీల్దారు కార్యాల యం వద్ద సోమవారం కార్మి కులు ధర్నా నిర్వహించారు. వెల్ఫేర్ బోర్డుకు యంత్రాంగాన్ని, బోర్డు కు పాలక మండలిని ఏర్పాటు చేసి కార్మిక సంఘాల ప్రతినిధులకు బోర్డులో స్థానం కల్పించాలని తెలిపారు . బోర్డులో నూతన కార్మికుల నమోదు కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో అవకాశం కల్పించాలని, వృద్ధాప్యం కారణంగా పని నుండి విరమించుకున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా పింఛను ఇవ్వాలని, కార్మికుల వైద్యం కోసం వెల్ఫేర్ బోర్డు లో తగు నియమావళిని నిర్ధారించాలని కోరారు. ఏరియా తాపీ వడ్రంగి, సెంట్రింగ్ , రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ , ఎఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఎఐటియుసి నాయకులు డి.సోమసుందర్, ఓసూరి వీర్రాజు, కళింగ లక్ష్మణరావు, భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా కార్యదర్శి అత్తిలి బాబీ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు కూటమి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది దాటినా భవననిర్మాణ కార్మిక సమస్యలు అజెండాలోకి రాకపోవడం విచారకరమని అన్నారు. అనంతరం సమస్యలపై తహశీల్దార్ సునీల్ కుమార్ కు వినతిపత్రాన్ని అందచే శారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు , అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, , జిల్లా నాయకులు అంకం భాస్కరరావు, రౌతు శ్రీనివాసరావు, మెండెం జేమ్స్ , కోడే సాయి బాలాజీ, ఏరియా కమిటీ నాయకులు పిల్లంగోళ్ల రాధాకృష్ణ, మాదు శ్రీను , తోట సత్యనారాయణ, కాకర్ల రాంబాబు , రెడ్డి మురళికృష్ణ , దుడే నాగరాజు, బుద్దాల రాజు , మద్దూరు సత్యనారాయణ, సనమండ్ర విజయ్ , జేనుల గోవిందు, వీరమల్లు రాధాకృష్ణ, యడ్లపల్లి శ్రీనివాస్,తాడేపల్లి రాజు, తోట మస్తాన్ రావు, గంధం నాగేశ్వరరావు, కామిరెడ్డి సత్యనారాయణ, అచ్యుత దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల నుండి గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మికసంఘం , ఎఐటియుసి ఆధ్వర్యంలో తరలివచ్చిన భవన నిర్మాణ కార్మికులు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వారు కూడా మరో వినతిపత్రాన్ని తాసిల్దార్ కు అందచేశారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు గంధం సత్యనారాయణ, కోశాధికారి కంకిపాటి రాజు, కమిటీ నాయకులు గోపిరెడ్డి నాగచంద్రరావు, పాలూరి సుబ్రహ్మణ్యం, నూకల సత్యనారాయణ, సిద్దిరెడ్డి సత్యనారాయణ , గండ్రోతు హనుమంతు, మద్దుకూరి నాగేంద్ర, తోట కోటేశ్వరరావు, పి.హరిశ్చంద్ర ప్రసాద్, కూనపాముల శేఖర్ తదితరులు నాయకత్వం వహించారు.



# రాజోలులో అన్న క్యాంటీన్ భవనానికి శంకుస్థాపన

**నిరుపేదలకు అండగా అన్న క్యాంటీన్.. శాసన సభ్యులు దేవ వరప్రసాద్**



**అమలాపురం పెన్ పవర్ జూలై 28 :** రాజోలులో 52 లక్షల వ్యయంతో నిర్మించనున్న అన్న క్యాంటీన్ భవనానికి రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అందే విధంగా రోజువారి పనులు చేసేవారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయండి..

**వన్నె చింతలపూడి సొసైటీ నుండి సవరపాలెం బల్లకట్ట వరకు**

**పెన్ పవర్ అమలాపురం రూరల్ జూలై 28:** అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి సొసైటీ దగ్గర నుండి సవరపాలెం బల్లకట్ట వరకు రోడ్డుగోతులతో ఉన్నది ఈ రోడ్డు మార్గం రాంజీ నగర్. మొల్ల చెరువు నాగా వారి రోడ్డు. ముంగండిపేట కలుపుతూ సవరపాలెం వెళ్ళను ఈ రోడ్డు దుస్థితి గురించి వన్నె చెంతలపూడి సర్పంచ్ మరియు ఎంపీటీసీ. గ్రామ సెక్రెటరీ .కూటమి నాయకులు ఈ రోడ్డుమీద శ్రద్ధ తీసుకొని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు నెరవేస్తారని. గ్రామస్తులు గోతులు లేకుండా రహదారి ఏర్పాటు చేస్తారని గ్రామస్తులు కోరుతున్నారు



# శిథిలావస్థ భవనాలు తొలగించండి

**విద్యార్థుల తల్లిదండ్రులు**





**ఎటపాక, పెన్ పవర్, జూలై 28:** అల్లూరి సీతా రామరాజు జిల్లా ఎటపాక మండలం లింగాల పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిధిలావస్థకు చేరుకుని ఎప్పుడు కూలుతుందో అనే భయంతో పాఠశాల పిల్లలు ఉపాధ్యాయులు భయభ్రాంతులతో దిక్కుబి క్కుమంటు బోధన సాగిస్తున్నారు,పాఠశాల పెచ్చులు పూర్తిగా ఊడిపోయి స్లాబ్ రాడ్లు విరిగి వేలాడుతున్న పట్టించుకోని అధికారులు, పాఠశాల భవనం లోపలికి పిల్లలుపోతే ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే భయంతో ఉపాధ్యాయులు పిల్లలను అటువైపుగా వెళ్లకుండా నిలుపుదల చేస్తున్నారు, తెలిసి తెలియని పిల్లలు ఏటైంలో అటువైపు వెళ్లి ఏం జరుగుతుందో అని భయంతో ఉపాధ్యాయులు ఆలోచనలోపడ్డారు, ప్రమాదాలు ఏమీ జరగకుండా ముందు చర్యలో భాగంగా శిథిలావస్థకు చేరుకున్న భవనాలను తొలగించాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో భద్రత సౌకర్యాలు తీసుకోవాలి

**అమలాపురం పెన్ పవర్ జూలై 28:** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యాలు భద్రత అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్ జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాష యాజమాన్యాలకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వినియోగ దారుల ఫోరం సభ్యులు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వ హించి ఫీజులు వసూలు, విద్యార్థినీ విద్యార్థుల బస్సులలో రవాణా భద్రత స్థానికంగా పాఠ్య నోటు పుస్తకాలు నిర్దేశిత ధరలకు విక్రయించడం బస్సులలో రహదారి భద్రత అంశాలలో సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ విద్యను వ్యాపార కోణంలో కాకుండా సామాజిక సేవా దృక్పథంతో అభ్యసింపజేసే దిశగా యాజమాన్యాలు వ్యవహరించాలని సూచిం చారు. వినియోగదారుల ఫోరం, ప్రభుత్వం రెగ్యులేటరీ ఫీజులు బోర్డు విధివిధానాల మేరకు ఫీజులను వసూలు చేయాలని సూచించారు. విద్య హక్కు చట్ట ప్రకారం అన్ని పాఠశాలలకు ట్యూషన్ ఫీజు ఒకే విధంగా ఉంటుందన్నారు. ఫీజులు చెల్లించిన సందర్భంలో తప్పనిసరిగా రసీదులు సమర్పించాలన్నారు. విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ యాజమాన్యాలు సీట్లు కేటాయి స్తూ పేద విద్యార్థులకూ నాణ్యమైన విద్యాబోధన చేపట్టాల న్నారు సమాజంలో వివిధ రకాల ఫీజులు చెల్లింపు పుస్తకాల తదితర అంశాలలో విని యోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన పెంచుకుని రక్షణ పొందాలన్నారు ధరలలో వ్యత్యాసం వలన వినియోగ దారులు నిలువునా మోసపో తున్నారని. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటుగా వినియోగదారునికి నాణ్యమైన సేవలు అందుతాయని, ముఖ్యంగా వినియోగదారులు హక్కులతో పాటు భాధ్యతలు కూడా తెలుసుకుని అన్యాయా లను అవినీతిని ప్రశ్నించినప్పుడే వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. ప్రతి వినియో గదారుడు ఫీజులు చెల్లింపు పుస్తకాలు కొనుగోలు కొనేటప్పుడు రసీదులను తీసుకోవాలని కోరారు నష్టపోయిన వినియోగదారుడు, వినియోగదారుల ఫోరమ్ ను ఆశ్రయించి న్యాయం పొందా లన్నారు. పాఠ్య నోట్ పుస్తకాలు అమ్మకాలు నిర్దేశిత ధరలమేరకే బాలల హక్కు చట్ట ప్రకారం ఐజనిక్గా ఎన్విరాన్మెంటును తీర్చిదిద్దడంతోపాటు కారిడార్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూ సర్వే లెన్స్ పెంచా లన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు భద్రతాపరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. విద్యా సంస్థ ఏర్పాటైన సందర్భం లో రూపొందించిన బైలాస్ నిబంధనలు, ఫీజు రెగ్యు లేటరీ అథారిటీ ప్రకారం వసూలు చేస్తూ విద్యాభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రధాన రహదారుల ప్రక్కనే ఉన్న విద్యాసంస్థలవారు సెక్యూరిటీ గార్డును తప్పనిసరిగా నియమిం చి రోజువారీగా రహదారి భద్రతా చర్యలను చేపట్టేలా చూడాలన్నారు. డిటిఓ డి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ యాజ మాన్యాలు పూర్తి ఫిట్నెస్తో వాహనాలు నడపాలన్నారు రహదారి భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైవర్ల బ్యాక్ గ్రౌండ్ క్రమశిక్షణ మానసిక శారీరక స్థితి ఆలోచన ధోరణి వంటి అంశా లను పరిగణన లో తీసుకుని బాధ్యతలు అప్పజెప్పాల న్నారు. బస్సు లో ఉండే 50 మంది పిల్లల, ప్రాణాలు జీవితాలు డ్రైవర్ చేతిలోనే ఉంటాయని తెలిపారు. కళాశాలకు వెళ్లే పిల్లలు తప్పనిసరిగా లైసెన్సులు పొంది హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ ఫోకస్ పెట్టాలని పాఠశాల యాజమాన్యాలు పట్ల విద్యార్థినీ విద్యా ర్థులకు భయం ఉంటుందని తల్లిదండ్రుల పట్ల భయం తక్కువగా ఉంటుందని యా జమాన్యాలే విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు తీసుకొని రావాలని ఆ యన సూచించారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వ హించే టప్పుడు రహదారి నిబంధనల పట్ల అవగాహన పెంపొందిం చేందుకై తప్ప నిసరిగా డిటిఓ ను ఆహ్వా నించాలని ఆయన కోరారు . జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా అనుభవజ్ఞులైన టీచర్లను నియమిస్తూ ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. పదవ తరగతి ఉన్నత చదు వులకు తొలిమెట్టని విద్యా నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడరాదని స్పష్టం చేశారు. పాఠ్య, బుక్ పుస్తకాల విక్ర యాలలో సామాజిక బాధ్య తతో లాభాపేక్ష లేకుండా విక్రయించాలని సూచిం చారు. వివిధ రకాల ఫీజులు వివరాలకు సంబంధించి పాఠశాల ప్రధాన ముఖ ద్వారం వద్ద ప్రదర్శన బోర్డు ఏర్పాటు చేయాలన్నారు విద్యాహక్కు చట్టం 12 (1) సి ప్రకారం బ్యాంక్ ఖాతా ప్రారంభిస్తే ట్యూషన్ ఫీజు నిధులు జమ అవుతాయన్నారు. వినియోగదారుల ఫోరం సభ్యులు మాట్లా డుతూ కాలం చెల్లిన బస్సులను ఎట్టి పరిస్థితులలోనూ నడపరాదని, ఆటోలలో భద్రతాప రంగా ఓవర్ లోడ్ లేకుండా మెలకువలు పాటించాలని కార్పొరేట్ పేరు తో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలకు బదులు ప్రైవేట్ పబ్లిషర్స్ గైడ్స్ వంటివి విక్రయించడం సబబు కాదని రాష్ట్ర ప్రభు త్వం నిర్దేశించిన పాఠ్య పుస్త కాల ద్వారానే విద్యాబోధన చేపట్టాలని యాజమాన్యాల ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్య ప్రతినిధులు వారం సభ్యులు అరిగెల బలరాం, విద్యా శాఖ డిప్యూటీ డీఈవో జిసూర్య ప్రకాష్, పరీక్షల కంట్రోలర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరు సీసీ రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం

**నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే వాహనాలు**

**అనధికార వాహనాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్**





**కాజులూరు, జూలై 28 పెన్ పవర్:** కాజులూరు గ్రామం లోని ప్రధాన సీసీ రోడ్డుపై వాహనాలను రూల్స్‌కు విరుద్ధంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో, గొల్లపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రోడ్డు మీద అనుమతి లేకుండా నిలిపిన నాలుగు ద్విచక్ర వాహనాలను గుర్తించి, వాటిని వెంటనే పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వాహన చోదకులకు జరిమానాలు విధించినట్లు గొల్లపాలెం పోలీస్ తెలిపారు. ప్రజా రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా వాహనాలను పార్క్ చేయడాన్ని నియంత్రించేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులకు పోలీసు శాఖ సూచించింది. ఈ సందర్భంగా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తమ వాహనాలను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎం మోహన్ కుమార్ హెచ్చరించారు. వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ శేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోస్తానీ నది తీర ప్రాంత రైతుల్లో హర్షం

**కోటి 30 లక్షల వ్యయంతో పనులు ప్రారంభం**





**పెనుమంట్ర, పెన్ పవర్,జూలై-28:** మండలం లోని సోమ రాజు ఇల్లింద్రపర్రు నుండి మాముదూరు వరకు ప్రవహిస్తున్న గోస్తానీ నదిలో ఆవరించి ఉన్న కిక్కిస తొలగింపు పనులు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో సోమవారం ప్రారంభం అయ్యాయి. గోస్తాన నది ప్రవహిం చే ప్రాంతంలో తరచూ ముంపు కారణంగా సోమరాజు ఇల్లింద్ర పర్రు నుండి మాము దూరు వరకు 18 కిలోమీట ర్ల పంట పొలాలు నష్టానికి గురవుతున్నాయి. గత ఏడాది భారీ వర్షాలకు నాట్లు వేసిన పొలాలు నీటము లుగాయి నెల రోజులుగా మురుగు దిగివకు వెళ్లకపోవ డంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ప్రాంత రైతులు ఇటీవల జరిగిన పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో సోమ రాజు ఇల్లింద్ర పర్రు గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దృష్టికి రైతు లు తీసుకువచ్చారు. గోస్తనీ నది తవ్వకాలు చేపట్టకపోతే క్రాప్ హాలిడే స్వచ్ఛందంగా ప్రకటిస్తామని రైతులు చెప్పడంతో ఎమ్మెల్యే పితాని సత్యనారా యణ సాగు నీటి ప్రాజెక్ట్ మురళీ కృష్ణంరాజు దృష్టికి డ్రైనేజీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించేం దుకు కృషి చేశారని రైతులు తెలిపారు. సుమారు వేల్పూర్ నుండి మాముదూరు వరకు 18 కిలోమీటర్ల పొడవు పేరుకు పోయిన కిక్కేస తొలగింపుకు సుమారు కోటి 30 లక్షల రూపా యలు ప్రతిపాదనలు చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ముంపు సమస్య తలెత్తకుండా సోమరాజు ఇల్లిందలపర్రు వద్ద కిక్కేస తొలగింపు ప్రక్రియ ప్రారంభించినట్లు డ్రైనేజీ ఏఈ వివేకానంద తెలిపారు మరో 20 రోజుల్లో గోస్తని నదిలోకి తొలగింపు పనులు పూర్తి చేస్తామని చెప్పారు. దీంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది. నాట్లు వేసిన రైతులు ఈ ఏడాది పంట చేతికి వస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు.

# అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం

**సమస్యకు పరిష్కారం చూపిన పంచాయితీ అధికారులు**




**చింతూరు, పెన్ పవర్, జులై 28:** చింతూరు గ్రామ పంచాయితీ పరిధిలోని శబరి నది ఒడ్డున ఉన్న అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో పంచాయితీ అధికారులు చొరవ చూపారు. ఇకపై చిన్నారులకు ఇబ్బందులు లేకుండా పాఠశాల కార్యకలాపాలు సాగేందుకు మార్గం సుగమమైంది. 2022లో వచ్చిన భారీ వరదల తరువాత కేంద్రంలో విద్యుత్ సౌకర్యం నిలిపివేయబడటంతో అక్కడ పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త సత్యవతి, ఈ సమస్యను చింతూరు సర్పంచ్ కారం కాన్నారావు, పంచాయితీ కార్యదర్శి సి. హెచ్. గంగరాజు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను తెలుసుకున్న వెంటనే వారు విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి, సోమవారం నాడు పంచాయితీ సిబ్బందితో కలిసి కేంద్రాన్ని సందర్శించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. తక్షణమే స్పందించిన సర్పంచ్, కార్యదర్శి, పంచాయితీ సిబ్బందికి అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రభుత్వం, అధికారులు ఇలా స్పందిస్తే గ్రామీణ స్థాయిలో చిన్నా చితకా సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని అభిప్రాయపడ్డారు.

# చింతూరు యువతికి అంతర్జాతీయ కరాటే పోటీలో కాంస్య పతకం



**కలకత్తా వేదికగా వైష్ణవికి అరుదైన గౌరవం**

**చింతూరు, పెన్ పవర్, జూలై 28:**పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలోని నెటాజీ ఇండోర్ క్రీడాంగణంలో జూలై 8 నుండి 10 వరకు జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో చింతూరు మండలానికి చెందిన లాడే వైష్ణవి కాంస్య పతకం (బ్రొన్జ్ మెడల్) సాధించి మన ప్రాంతానికి మంచి పేరు తెచ్చింది. ఆల్ ఇండియా సైషిన్ కై షిటో ర్యూ కరాటే సమాఖ్య ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించబడినాయి. వివిధ రాష్ట్రాల నుండి, ఇతర దేశాల నుండి వచ్చిన పలువురు పోటీదారుల మధ్య జరిగిన కఠిన పోటీలో వైష్ణవి చక్కటి ప్రతిభను ప్రదర్శించి మూడవ స్థానం సాధించింది. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన వైష్ణవి సాధనకు స్థానికులు, బంధువులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థిని అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించడం చిరస్మరణీయమని అన్నారు. వైష్ణవి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, రాష్ట్రం, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చింతూరు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# పీజీఆర్ఎస్‌లో 65 ఫిర్యాదులు స్వీకరణ

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : జిల్లా ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్ ,జూలై 28 పెన్ పవర్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కింద జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం 65 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,కు స్వయంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటికి తక్షణమే స్పందించారు.ప్రతి ఫిర్యాదుదారుడిని శ్రద్ధగా వినిన ఎస్పీ , సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో టెలిఫోన్‌లోనే మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల న్యాయబద్ధమైన సమస్యలు వేగంగా పరిష్కారమవాలని, పీజీఆర్ఎస్ అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.పోలీసు స్టేషన్లలోనూ ఫిర్యాదు అవకాశం.ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ, “జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనివారు తమ సమీప పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు లేదా సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఫిర్యాదులు చేయవచ్చు. అలాంటి ఫిర్యాదులను పీజీఆర్ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి తగిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు సత్వర న్యాయం చేయడమే మాకు లక్ష్యంగా ఉంది” అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, వారి సమస్యలను అధికారుల సహకారంతో వేగంగా పరిష్కరించే చర్యలు తీసుకోవడంలో జిల్లా పోలీసు శాఖ ముందుండటం శ్లాఘనీయమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఏజెన్సీలో 33 ఆశ వర్కర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం

## ఈనెల 29వ తేదీ ఉదయం 9:30 నుంచి ఎంపిక ప్రక్రియ..



**దేవీపట్నం/రంపచోడవరం,పెన్ పవర్,జూలై28:** ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న 33 ఆశ వర్కర్ పోస్టులను ఈనెల 29వ తేదీ నుంచి కమిటీ ద్వారా భర్తీ చేయనున్నట్లు రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆమె మీడియాతో మాట్లాడారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని, ఎంపిక ప్రక్రియ రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 29న ఉదయం 9:30 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.విభాగాల వారీగా ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి,బొదులూరు పిహెచ్సీ పరిధిలో, బొడ్డు మామిడి వీధి, ముంత మామిడి, ఇవ్వంపల్లి-3 పోస్టులు,చవిటి దిబ్బలు పిహెచ్సీ పరిధిలో గుమ్మరీపాలెం, చందుర్తి-2 పోస్టులు,దేవీపట్నం పిహెచ్సీ పరిధిలో ఏనుగుల గూడెం, గానుగులగూడెం-2 పోస్టులు,గంగవరం పిహెచ్సీ పరిధిలో: గొరగుమ్మి, ఎండపల్లి-2 పోసులు,గుర్తేడు పిహెచ్సీ పరిధిలో: కొత్తూరు, పలుసూరి మెట్ట-2 పోస్టులు,వాడపల్లి పిహెచ్సీ పరిధిలో: భూసిగూడెం, కొత్త వీధి,ఇసుకపట్ల-3 పోస్టులు, ఇందుకూరుపేట పిహెచ్సీ పరిధిలో: దేవారం, ఇందుకూరుపేట-2 పోస్టులు, మారేడుమిల్లి పిహెచ్సీ పరిధిలో: దెందులూరు-1 పోస్టు,నరసాపురం పిహెచ్సీ పరిధిలో: ఉసిరి జొన్నలు, కొమరవరం-2 పోస్టులు,పెద గెద్దాడ పిహెచ్సీ పరిధిలో: బోర్నగూడెం, పెద్ద గెద్దాడ, రంపచోడవరం-3 పోస్టులు,అనేముపల్లి, ధారగూడెం గ్రామాల్లో-7 పోస్టులు,పిడత మామిడి పిహెచ్సీ పరిధిలో: ముల్లేరు, పి. నెల్లిపూడి-2 పోస్టులు,రాజవొమ్మంగి పిహెచ్సీ పరిధిలో: రాజవొమ్మంగి-3, సుబ్బంపాలెం-1, కిమ్ములగడ్డ-1,ఈ పోస్టులకుగాను జూలై 25వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించామని,ఆసక్తిగల అభ్యర్థులు 29వ తేదీన నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని సబ్ కలెక్టర్ కల్పశ్రీ స్పష్టం చేశారు.

# ఆగస్టు 12న రామచంద్రపురంలో కోనసీమ యూత్ మీట్

### యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

### యువతలో చైతన్యం నింపే కార్యక్రమం : మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, జూలై 28 పెన్ పవర్:** యువతే దేశ భవిష్యత్తు, సమాజానికి మార్గదర్శకులు కావాలంటూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆగస్టు 12న అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రపురంలోని విజయ్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు “కోనసీమ యూత్ మీట్” పేరుతో ఏర్పాటు చేయనున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సోమవారం సాయంత్రం మంత్రి యువత సమక్షంలో ఆవిష్కరించారు. యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, “యువత సమాజ పట్ల సామాజిక బాధ్యతతో కూడిన విధానంలో ముందుకు సాగాలి. వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీసి, నాయకత్వ లక్షణాలను నాటే ప్రయత్నమే కోనసీమ యూత్ మీట్ ఉద్దేశ్యం. ఇది యువత జీవితాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది” అని తెలిపారు.పోటీలు, బహుమతులు-యువతకు ప్రోత్సాహం యువతలో చైతన్యం కలిగించేలా వివిధ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని యువతకు ఈ కార్యక్రమం ఒక దిశానిర్దేశక వేదికగా నిలవనుందన్నారు. పిలుపునిచ్చిన



మంత్రికోనసీమ జిల్లాలోని యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చిన మంత్రి వాసంశెట్టి సుభాష్, “ఈ యూత్ మీట్ మీ జీవితాల్లో ఒక మలుపు తిప్పే సందర్భంగా మలచుకోండి. మీలోని శక్తి, సత్తాను గుర్తించుకోండి” అంటూ ఉద్దేశ్యపూరిత సందేశం ఇచ్చారు.కోనసీమ యూత్ మీట్ యువత సామాజిక మేలుకోసమైన మార్గాన్ని నిర్దేశించేందుకు, దేశ అభివృద్ధిలో భాగస్వాములయ్యేలా ప్రోత్సహించేందుకు వినూత్న వేదికగా నిలవనుంది.

# అర్జీదారుల సమస్యలపై అంకితభావంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

**అమలాపురం పెన్ పవర్ జూలై 28:** అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సకాలంలో క్రియాత్మకంగా నూటికి నూరు శాతం సంతృ ప్తి కొలమానంగా తగు పరి ష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక ద్వారా సుమారుగా 228 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ప్రజల ఫిర్యాదులు, అభ్యంతరాల ను స్వీకరించి వాటిని సంతృప్తికర స్థాయిలో సమర్థవంతంగా పరిష్క రిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేయాలని, బాధ్యతాయు తంగా అర్జీదారుల సమస్యలపై సకాలంలో స్పందిస్తూ అంకితభావంతో పనిచే యాలన్నారు. ఫిర్యాదులపై వేగవంతమైన పరిష్కారంపై సంబంధిత అధికారులకు మార్గ నిర్దేశం చేయాలన్నా రు. అర్జీదారులకు ఫిర్యాదు స్థితిపై సమా చారాన్ని 1100 ద్వారా తెలుసుకోనవచ్చునన్నారు. ఫిర్యాదులు పరిష్కార స్థితిలో ప్రతి స్పందనను తెలుసుకునేందుకు ఐవీ ఆర్ఎస్ డిజిటల్ యాప్ ప్రశ్నావళి ద్వారా తెలుసుకుంటూ సంతృప్తి చెందని పక్షంలో మరల ఆ దరఖాస్తు పునరావృతం అవుతుందన్నారు.కావున నిర్దేశిత గడువులోగా అర్జీలు పరిష్కరిస్తూ అర్జీలు పున రావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ గడుగు లోగా పరిష్కరించాలని ఆదేశించారు .ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పిడి మధుసూదన్, వికాస జల మేనేజర్ జీ రమేష్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ సమావేశపు హాల్లో గ్రీవెన్స్ కార్యక్రమం

## మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలపై స్పందన

- 64 దరఖాస్తులు స్వీకరణ కొన్నింటికి తక్షణ పరిష్కారం
- రహదారి పనుల కోసం సర్పంచుల వినతిపత్రాలు
- ఆర్ఓఎఫ్ఆర్ పట్టా మంజూరు కోరిన పెద్దభీంపల్లి రైతులు
- సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు



**దేవీపట్నం/రంపచోడవరం,పెన్ పవర్,జూలై28:** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలపై వచ్చిన 64 దరఖాస్తులను పరిశీలించి కొన్నింటిని తక్షణమే పరిష్కరించినట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. మిగిలిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నట్టు చెప్పారు.సోమవారం రంపచోడవరం ఐటీడీఏ హాలులో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ,ఐటీడీఏ ఏపీఓ డి.ఎన్.వి.రమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు రహదారి పనులు మధ్యలో ఆగిపోయాయని, వెంటనే కొనసాగించాలని పలువురు ప్రజాప్రతినిధులు వినతులు సమర్పించారు. చెలకవీధిలో 160 కుటుంబాలకు త్రాగునీరు, పెద్దభీంపల్లిలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టా మంజూరు,మర్రిపాలెంలో వాటర్ ట్యాంక్ మరమ్మతులు వంటి దరఖాస్తులు అందాయి.ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. సమస్యలను పరిశీలించి అర్హతల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఐటీడీఏ పీఓ ఆదేశించారు.

# కొమరవరంకు రహదారి సౌకర్యం కల్పించండి

## ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి వినతి అందజేసిన గ్రామస్తులు



**గంగవరం, పెన్ పవర్, జూలై 28:** గంగవరం మండలం కుసుము రాయ్ జంక్షన్ నుండి కొమరవరం గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని మరిపాలెం సర్పంచ్ మడకం వెంకటేశ్వర్లు దొర మాజీ సర్పంచ్ కోటం చిన్నాలు దొర ఆధ్వర్యంలో కొమరవరం కు చెందిన గ్రామస్తులు సోమవారం రంపచోడవరం ఐటీడీఏలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం అందజేశారు. సుమారు 15 సంవత్సరాల క్రితం గ్రావెల్ రహదారి నిర్మించారని ,ఆ రహదారి వర్షాలకు కొట్టుకుపోయి అద్వాన స్థితికి చేరుకుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి వివరించారు తమ గ్రామానికి వెంటనే రహదారి నిర్మాణం చేపట్టకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రహదారి అధ్వానంగా ఉండడం వల్ల గ్రామస్తులు అనారోగ్య పరిస్థితులకు గురైనట్లయితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ అధికారి హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు.

# తూర్పులంకలో సుపరిపాలన తొలి అడుగు

**ఎమ్మెల్యే ఆనందరావు**

**సుపరిపాలన సాధనకు కూటమి సభ్యుల భాగస్వామ్యం**



**అల్లవరం,పెన్ పవర్, జూలై 28:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం భాగంగా తూర్పులంక గ్రామంలో సోమవారం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించరు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని,ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమంచే పట్టమని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. రోడ్ సమస్య త్వరలో నే పరిస్కారం అవ్వుతుంది అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కుళాయి వాటర్ మురకి రంగు లో వస్తుంది అని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, డీసీఎమ్ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, దేవగుప్తం సొసైటీ అధ్యక్షులు వేగిరాజు వెంకట రాజు, అల్లవరం చైర్మన్ దాట్ల గోపిరాజు,పచ్చిమాల ఏడుకొండలు,మంథా ఫణి,కొల్లు విష్ణుమూర్తి,యాళ్ళ కాసుబాబు, కడలి శ్రీనివాసరావు,జల్లి దొరబాబు, బొంతు ఉదయకుమార్, కడలి కాళిదాసు, కడలి దుర్గావరలక్ష్మి, మంతెన సురేష్ రాజు, అల్లూరి గోపాలకృష్ణంరాజు, పోతుల నాగరాజు, వడ్డీ సుభాషిణి, కాంద్రేగుల వాణి అచ్యుతం, మూతబత్తుల రామంబాబు, మామిడిశెట్టి శ్రీరామ్, బళ్ల సత్యనారాయణ, వాసర్ల అప్పారావు,రాయుడు రాంబాబు, కాకిలేటి సూరిబాబు,ఇసకోను సాంబ,గెడ్డదా శ్రీను,పోతుల అప్పారావు,గుబ్బల నాగేశ్వరరావు, కడలి రామకృష్ణ శెట్టి,సాధనాల గోవిందరాజు,గుమ్మడి సూర్యప్రకాష్ రావు, వేగిరాజు శ్రీనివాసరావు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్, సైబర్ నేరాలపై అవగాహన

**ట్రాఫిక్ పోలీసులు**





**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ జూలై 28 :** ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్ టీసింగ్ , సైబర్ నేరాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు కాకినాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కాకినాడ రాజీవ్ గాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు ఉద్దేశించబడింది. ట్రాఫిక్ నియమాలపై అవగాహన:ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు వివిధ అంశాలపై విద్యార్థులకు సమాచారాన్ని అందించారు. ముఖ్యంగా: మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరంట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ మరియు మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరిక జీబ్రా లైన్లు లేని చోట రోడ్డును ఎలా దాటాలో, ట్రాఫిక్ సైన్‌బోర్డ్లను ఎలా అర్థం చేసుకోవాలో వివరాలుఆటోలలో అధికంగా ప్రయాణించ రాదని, డ్రైవర్ దెగ్గర కూర్చోవద్దని సూచనలుబస్సుల ఫుట్‌బోర్డ్‌పై ప్రయాణించడం ప్రమాదకరం అని హెచ్చరికమద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతి వేగం ప్రమాదాలకు దారితీస్తుం దని వివరించడం జరిగింది.సైబర్ నేరాలపై అవగాహన: విద్యార్థులకు సైబర్ నేరాల ముప్పు గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. ముఖ్యాంశాలు:ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్ ఆఫర్లునకిలీ ఉద్యోగ ప్రకటనలు/వర్క్ ఫ్రామ్ హోం స్కామ్ని జిటల్ అరెస్ట్ మోసాలుఅత్యవసర సందర్భాల్లో 112, ఆర్థిక మోసాల నివేదిక కోసం 1930, మరియు మహిళల భద్రత కోసం 1972 వంటి హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై స్పష్టమైన సమాచారం అందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రత, చట్టాలపై అవగాహన పెరగడమే కాక, వారు తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలు చేరవేసేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉన్నట్టు కాకినాడ ట్రాఫిక్ 1 సీఐ ఎన్.రమేష్ పేర్కొన్నారు.

# ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని మృత్యుంజయ హోమం

**కిర్లంపూడి, పెన్ పవర్ జూలై 28:** మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మండల కేంద్రమైన కిర్లంపూడి సంత మార్కెట్ లో వేంచేసియున్న శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ లక్ష్మీ గణపతి హోమం, మృత్యుంజయ హోమం, ధన్వంతరి హోమంతోపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ సతీమణి ముద్రగడ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మావతి సమక్షంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం,మృత్యుంజయ హోమం, ధన్వంతరి హోమం తోపాటు వేద పండితులు బాదంపూడి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు, తమ అభిమాన నాయకుడు ముద్రగడ పద్మనాభం ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రజా ఆశీస్సులతో, ఆ దేవుని కృపా కటాక్షములతో ఆయన ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యంతో కిర్లంపూడి తిరిగి రావాలని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హోమాలు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హోమం, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముద్రగడ సతీమణి పద్మావతి



## మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో 9 మందికి జరిమానా

కిర్లంపూడి,పెన్ పవర్, జూలై : మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ప్రత్తిపాడు మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి 9 మందికి జరిమానా విధించినట్లు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై.ఆర్. కె. శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా ఎస్పి, జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిని కిర్లంపూడి పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి 10,000 రూపాయలు 90 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వై ఆర్. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.





# ఎల్‌టీఆర్ కేసులను తక్షణమే పరిష్కరించాలి

**ఎస్‌డీసీ కోర్టును చింతూరులో ఏర్పాటు చేయాలి**

**ఆదివాసి జేఏసీ, సంక్షేమ పరిషత్ డిమాండ్**

**చింతూరు, పెన్ పవర్, జులై 28:** చింతూరు డివిజన్‌లోని ఐటిడిఏ పరిధిలో ఉన్న ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ (ఎల్‌టిఆర్) కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, చింతూరు ఐటిడిఏలో ఎస్‌డీసీ కోర్టును ఏర్పాటు చేయాలని ఆదివాసి జేఏసీ, ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో చింతూరు ప్రాజెక్టు అధికారిని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ మాట్లాడుతూ, చింతూరు ఏజెన్సీ పరిధిలో నాన్ ట్రైబల్స్ అక్రమ భూ ఆక్రమణలు, నిర్మాణాలు పెరుగుతున్నాయి. వీటిని వెంటనే తొలగించాలి. ఇప్పటికే హైకోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ జీవోలు, ఏజెన్సీకి ప్రత్యేకంగా వర్తించే 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరుల ఆక్రమణలు చట్టవిరుద్ధమైనవే. అయినా అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారు అని ఆరోపించారు. నాన్ ట్రైబల్స్ పేర్లపై నమోదైన ఎల్‌టిఆర్ కేసులను ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని, తద్వారా గిరిజనుల హక్కులను రక్షించాలని కోరారు. అలాగే, వలస వచ్చిన గిరిజనేతరుల అక్రమ కట్టడాలను కూల్చివేత ప్రక్రియను కూడా వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసి నేతలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐటిడిఏలో రైతులకు అవగాహన సదస్సు

**వివిధ శాఖల అధికారులతో 31న కార్యక్రమం**



**చింతూరు, పెన్ పవర్, జూలై 28:** చింతూరు డివిజన్‌లోని నాలుగు మండలాల రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సంబంధిత సేవలు, పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని జూలై 31వ తేదీన ఐటిడిఏ చింతూరు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు అపూర్వ భారత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, ప్రకృతి వ్యవసాయం, పశు సంవర్ధక శాఖల అధికారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. రైతులకు వరి, మిర్చి వంటి పంటల సాగు, బిందు సాగు పద్ధతులు, తోటల అభివృద్ధి, ఆయిల్ ఫామ్ నిర్వహణ, పంటల పశువుల బీమా, కోళ్ల, పశువుల పెంపకం, కిసాన్ క్రెడిట్ కార్డులు, ఈ క్రాప్ బుకింగులు, సబ్సిడీ ఎరువులు వంటి విషయాలపై పూర్తి వివరాలు అందించనున్నారు. రైతులు అందరికీ ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అందుకే నాలుగు మండలాలకు చెందిన రైతులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ప్రాజెక్టు అధికారి కోరారు.

# రిపోర్టర్ నాగ శ్రీనివాస్‌కు పలువురు పరామర్శ



**అమలాపురం పెన్ పవర్ జూలై 28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామానికి చెందిన పెంట నాగ శ్రీనివాస్ మాతృవియోగంతో బాధపడుతున్న సందర్భంగా సోమవారం పలువురు తండ్రి పెంట నారాయణస్వామి మృతికి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా అయినవిల్లి మండలం వీరవల్లి పాలెం గ్రామానికి చెందిన సర్పంచ్ సలాది బుచ్చిరాజు, కొండుకుదురు సర్పంచ్ మేడిద దుర్గాప్రసాద్, అంబటి రాజు దామిశెట్టి వినోద్ మేడిద శ్రీను శ్రీను, వీరవల్లి పాలెం జనసేన ఎంపీటీసీ అడపా వెంకట నాగభూషణం, జనసేన జిల్లా కార్యదర్శి మద్ద చంటిబాబు, ఎంపీటీసీ గుర్రాల రాంబాబు, గుర్రాల గణేశ్వరరావు జనసేన నాయకులు పడాల గిరి, గోకర కొండ సత్యనారాయణ, చిట్నీడి వెంకటేశ్వరరావు, గున్నారి అన్నవరం, చిక్కం సత్యనారాయణ ,బొబ్బిలి బ్రహ్మం ,పైబోడి సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు కొత్తపేట నియోజకవర్గ సంగీత సత్యనారాయణమూర్తి, వివిధ దినపత్రికల ఎడిటర్ ఆలమూరు సూరపరెడ్డి శ్రీరామ్మూర్తి, సుంకర ఆంజనేయులు, ఉప్పలఉత్తం మండలం భీమనపల్లి కు చెందిన సుంకర శ్రీను తదితరులు పరామర్శించారు.





# పేదరికం నిర్మూలనలో భాగస్వాములవ్వండి

**ఐటిడిఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ పిలుపు**

**జీరో పావర్టీ పి4 కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకం**

**నిమ్మలగూడెం బడిబిడ్డను దత్తత తీసుకున్న ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి**

**చింతూరు, పెన్ పవర్, జూలై 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలన్న దృష్టితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన జీరో పావర్టీ పి4 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాలని, అందులో భాగస్వాములవ్వాలని ఐటిడిఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ ఐఏఎస్ పిలుపునిచ్చారు. చింతూరు డివిజన్‌లో ఇప్పటికే 46 గ్రామాల్లో 42 గ్రామసభలు నిర్వహించామన్నారు. మొత్తంగా 9449 కుటుంబాలను బంగారు కుటుంబాలు గా గుర్తించామన్నారు. ఈ పథకం ద్వారా అత్యంత సంపన్నులు పేద కుటుంబాలకు మార్గదర్శకులుగా మద్దతుగా నిలవాలని తెలిపారు. మార్గదర్శకులు ఆర్థిక సహాయం, కెరీర్ మార్గదర్శనం, వ్యాపార అవసరాలకు పునాది కల్పించగలరన్నారు. ఈ సందర్భంగా మడకం రిత్విక్ అనే మూడో తరగతి విద్యార్థిని నిమ్మలగూడెం ఎంపీపీఎస్ స్కూల్‌లోని విద్యార్థిని తల్లిదండ్రులు కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారని, చదువులో ప్రతిభ కనబరుస్తున్న ఆ బిడ్డను స్వయంగా దత్తత తీసుకున్నట్లు తెలిపారు. అతని చదువుకు కావలసిన పూర్తి సహాయాన్ని అందించనున్నట్టు పేర్కొన్నారు. పి4 కార్యక్రమం ద్వారా మార్గదర్శకులు రెండు రకాలుగా సహాయం చేయవచ్చు. ఒకటి కుటుంబాన్ని దత్తత తీసుకుని దీర్ఘకాలికంగా ఆర్థిక, విద్యా, ఉపాధి మార్గాల్లో మద్దతు ఇవ్వడం. రెండు, అవసరమైన ప్రాంతాలలో ఒకేసారి నిధులు అందించడం. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, మీడియా మిత్రులు వంటి సమాజంలోని అన్ని వర్గాలవారు ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని, పేదరిక నిర్మూలనలో తమ వంతు పాత్ర పోషించాలని ప్రాజెక్ట్ అధికారి కోరారు. మార్గదర్శకులుగా నమోదు కావాలనుకునేవారు https://zeropovertyp4. ap.gov.in/SuccessStory Dashboard.html వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వివరించారు.

# ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంగా తిరిగి రావాలని 24 గంటలపాటు ఏకాహం



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 28:** హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు సంపూర్ణ ఆరోగ్యంతో కిర్లంపూడి తిరిగి రావాలని మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత, ముద్రగడ కుటుంబీకుల ఇలవేల్పు అయిన నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఏకాహం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు,ముద్రగడ అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన పలు భజన సంఘాల సభ్యులు ఏకధాటిగా 24 గంటలపాటు భక్తి గీతాలు ఆలపించి ముద్రగడపై ఉన్న తమ అభిమానాన్ని, అనుబంధాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ముద్రగడ అభిమానులు, భజన మండలి సభ్యులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు,మాజీ మంత్రి,రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో కిర్లంపూడి తిరిగి రావాలని గ్రామ దేవత అయిన నూకాలమ్మ అమ్మవారిని మొక్కుకొని, అమ్మ వారి ఆశీస్సులు ముద్రగడపై ఉండాలని ఆమె సన్నిధిలో ఏకధాటిగా 24 గంటలపాటు భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు

# ఇందుపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు



**అమలాపురం రూరల్ పెన్ పవర్ జులై 28 :** అమలాపురం నియోజకవర్గం, సుపరిపాలన తొలి అడుగు రూరల్ మండలం, ఇందుపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న గౌ.శ్రీ. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు లిఈరోజు కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర ఎస్. సి.సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, వాసురాజు, దున్నాల దుర్గ, మోటూరి బాలాజీ, చొల్లంగి అప్పాజీ, చింతా శంకరమూర్తి, మాడ మాధవి, మల్లుల రామకృష్ణ, విప్పర్తి ఆదినారాయణ, ఉల్లింగి రెడ్డి నాయుడు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- **అమలాపురం రూరల్ పెన్ పవర్ జులై 28 :** అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, ఇందుపల్లి గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క త్రిసభ్య కమిటీ అధ్యక్షులుగా మోటూరి బాలాజీ, వన్ పర్సన్ కుడిపూడి ఏడుకొండలు, పర్సన్ టు విప్పర్తి రమేష్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై వారికి అభినందనలు తెలియజేసిన, ఎమ్మెల్యే గౌ.శ్రీ. అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు
- ఈ కార్యక్రమం లో డి.సి.ఎం.ఎస్. చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

